గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 05-11-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-11-05 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-11-06 | 2021-11-07 | 2021-11-08 | 2021-11-09 | 2021-11-10 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 12.0 | 8.0 | 40.0 | 24.0 | 5.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.4 | 29.9 | 28.8 | 28.7 | 30.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.2 | 22.7 | 22.0 | 21.9 | 20.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 88 | 86 | 87 | 87 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 51 | 51 | 53 | 55 | 52 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 7.0 | 8.0 | 9.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 30 | 40 | 40 | 40 | 40 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 5 | 7 | 6 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ ఒక మోస్తరు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

మినుము, పెసర విత్తుకొనే రైతులు తప్పనిసరిగా కిలో విత్తనానికి 2.5 గ్రా. థైరామ్ / కాప్టాన్ తో విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

రబీ వేరుశనగ విత్తేందుకు సిద్ధ పడుతున్న రైతులు ధరణి, నారాయణి, కదిరి-6 వంటి రకాలను ఎన్నుకొని విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • నీటి వసతి క్రింద నవంబరులో వేరుశనగ విత్తేందుకు సిద్ధపడుతున్న రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1073 వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టెబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • రబీ మొక్క జొన్న విత్తుకోనేందుకు ఇది అనువైన సమయం. విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తిన 24-48 గం.లలో నేలలో తేమ ఉండగానే అట్రజిన్ కలుపు మందు తేలిక నేలలలో ఎకరాకు 800 గ్రా. లేక బరువు నేలల్లో 1200 గ్రా. / 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | • బాల్య దశలో వున్న అపరాలలో ప్రస్తుతం చిత్త పురుగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో తేనెమంచు పురుగులు మరియు పక్షి కన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. + కార్బండిజమ్ 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ 0.3 మీ. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వంకాయలు | ప్రస్తుత వాతావరణం వంగలో కాయ మరియు కొమ్మ తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా పురుగు ఆశించిన కాయలు, కొమ్మలను త్రుంచి, తీసి నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి. లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |